అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 224 | 23-09-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## అమెరికాతో దౌత్య సంబంధాల్లో
# కేంద్ర ప్రభుత్వం విఫలం

- మనవాలకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు
- కేంద్రం నిమ్మకే నీరెత్తినట్లుగా ఉంది
- మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



## ఆక్రమణల తొలగింపులో
# వెనక్కి తగ్గం

- ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

వివరాలు 2లో..



ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## పేదల ఇళ్లపై
# బుల్డోజర్లు

- కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు
- బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు.

వివరాలు 2లో..



## తెలంగాణ సాధనలో సింగరేణిది
# ప్రత్యేక పాత్ర

- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి
- బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు.

వార్త 2లో







2 లో..

# నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు.



# దమ్ముంటే బిల్డర్లు... నాయకులు ఆక్రమణలు కూల్చండి

వివరాలు 2లో

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజులరామారంలో పర్యటించి
- బాధితులను పరామర్శించిన ఈటెల

## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక
# వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన

6లో

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు.



# 26న రేవంత్ చేతుల మీదుగా బతుకమ్మ కుంట ప్రారంభం: రంగనాథ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు. చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మ కుంటను రూ. 7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు- చేసిం ది. ఈ స్థలంలో చెరువుని అభివృద్ధి చేసింది. ఈ ఏడాది బతు కమ్మ పండుగ ఉత్సవాలు ఇక్కడే నిర్వహిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



# నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

6 లో..

రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి.

# అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలం

### మనవాళ్లకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

### కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది

### మంత్రి పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి తెలివి తేటలను మన దేశంలో పెట్టాలని కోరుతున్నాను.. ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ వేసి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారంతా తెలంగాణలో పెట్టు-బడులు పెట్టాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

### బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

### బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

# నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

### ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకుల ఆక్రమణలు కూల్చండి

### పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా

### ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా

### పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త

### గాజులరామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

**మేడ్చల్ అక్షరకలం ప్రతినిధి**



హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి



పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఫైర్ అయ్యారు ఎంపీ ఈటల రాజేందర్. శంకర్ హిల్స్ లాంటి ప్రాంతాల్లో వంద కోట్ల ఎకరాల ఉన్న భూములను కబ్జా చేస్తే హైడ్రా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నల వర్షం కురిపించారు. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే హైడ్రా అధికారులకు మంచి జరుగదని హితవు పలికారు. గాజుల రామారంలోని పేదలు పరాయి వారు కాదని... పాకిస్థాన్, బంగ్లాదేశ్ వాళ్లా..?.. భారతమాత బిడ్డలు కాదా..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్లను కూలగొట్టడం ఆపాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.



# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

### కాంగ్రెస్‌ను నమ్మినిందుకు నిండా మునిగారు

### బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

## యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఇవో

**విజయవాడ,**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు- కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రప రుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు- ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.

# భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి

**వరంగల్**

వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు గనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి దర్శనానికి అనుమతించారు. నవరాత్రులను పురస్కరించుకొని వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రాకతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

## వేడుకగా ఉత్సవాలు ప్రారంభం

## చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ

నిర్మల్ ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

## స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి

## శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,**

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రభు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్షియం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

## అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు

**అమరావతి**

ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. 'థాంక్స్ మోదీ' స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

## తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు భారీగా తరలివచ్చిన భక్తులు



**విజయవాడ,**

వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుంద రి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్య్రం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపో తాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వ రూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్య్రం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది. భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ. నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజమైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు

## ఏయేడు 20లక్షల మంది వస్తారని అంచనా హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



**విజయవాడ,**

ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు- చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు-లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విప్లవమా.. సాధ్యమా?

**నేపాల్‌లో అరాచక విప్లవంతో పార్లమెంటు, సుప్రీంకోర్టును తగులబెట్టి, పాలకులను సజీవంగా దహనం చేసిన తరువాత చాలామంది చిత్రమైన మేధావులు ఇండియాలో కూడా ఇలాంటి విప్లవం వస్తుందా? అనే చర్చలు సాగిస్తున్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పక్షం అందరికీ నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు. కానీ ఈ దేశంలో నేపాల్ తరహా విప్లవం ఎప్పటికీ రాదు. నేపాల్ అనేది మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఒక రాష్ట్రం లాంటిది. ఒక రాష్ట్రంలో నేపాల్‌ను మించిన విధ్వంసం జరగవచ్చు.. కానీ ఇది సువిశాల భారతదేశం. ఇక్కడ ఏదో ఒక రాష్ట్రంలో అల్లర్లు చెలరేగినంత మాత్రాన దేశంలో నేపాల్ లాంటి విప్లవం వస్తుందని కలలు కంటే దేశం గురించి అవగాహన లేనట్టే. ఒకవైపు నేపాల్ తరహా విప్లవం గురించి చర్చలు జరుగుతున్న సమయంలోనే మావోయిస్టుల నుంచి ఆసక్తికరమైన ప్రకటన వచ్చింది.రెండుమూడు దశాబ్దాల క్రితం జర్నలిస్టులు నక్సల్ నాయకుడిని ఇంటర్వ్యూ చేసి వస్తే కు హీరో ఇమేజ్ వచ్చేది. నక్సల్ నాయకుడి ఇంటర్వ్యూ మీడియాలో హైలైట్ అయ్యేది.**

అలాంటిది మావోయిజానికి ఆయుధం ఊపిరి లాంటిది. అలాంటి ఊపిరినే వదిలేస్తాం అని మావోయిస్టులు ప్రకటిస్తే మీడియాలో పెద్దచర్చలు లేవు. ఒకరోజు మామూలు వార్త తప్ప అంతకుమించి ప్రచారం లేదు. ఒకవేళ ఈ ప్రకటన మావోయిస్టుల పేరుతో ఎవరో విడుదల చేసిన తప్పుడు ప్రకటనా? అనే అనుమానం రావడం సహజం. అలా తప్పుడు ప్రకటన అయి ఉంటే అదేరోజు లేదా మరుసటి రోజు 'ఆ ప్రకటన మేం విడుదల చేయలేదు, తప్పుడు ప్రకటన' అని మావోయిస్టులు ఖండన విడుదల చేసేవారు. సెప్టెంబర్ 17న ప్రకటన విడుదలైతే ఐదురోజులు గడిచినా వారి నుంచి ఖండన ప్రకటన రాలేదు. కాబట్టి అది మావోయిస్టుల ప్రకటన అనే నిర్ధారణకు రావచ్చు. ఆయుధ పోరాటాన్ని నిలిపివేసి, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టు అధికార ప్రతినిధి అభయ్ ప్రకటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లేదా వారి ప్రతినిధులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు మావోయిస్టులు ప్రకటించారు. దీనిపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ ప్రకటనకు ముందే అమిత్ షా గతంలో దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉంటే ఇప్పుడు ఆరుకు పడిపోయాయని, 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించనున్నట్టు ప్రకటించారు. నక్సలిజం సంపూర్ణ నిర్మూలనకు కేంద్రం దూకుడుగా వ్యవహరిస్తుండటం తో కొంత ఊపిరి పీల్చుకొనే అవకాశం కోసం మావోయిస్టులు ఆయుధాలు వదిలి శాంతి చర్చలకు సిద్ధం అవుతున్నట్టు భావించవచ్చు.అయితే 'పూర్తిగా నిర్మూలించే అవకాశం చేతిలో ఉన్నప్పుడు చర్చలు ఎందుకు? సమస్యను శాశ్వతంగా లేకుండా చేసుకోవాలి' అనేది కేంద్ర ప్రభుత్వం ఉద్దేశం కావచ్చు. అందుకే స్పందించడం లేదేమో. నేపాల్‌లో కూలిపోయిన ప్రభుత్వం అంతకుముందు తీవ్రవాదాన్ని నమ్ముకొన్న నక్సలైట్లదే. ఓ రెండు మూడు దశాబ్దాల క్రితం ఆంధ్రప్రదేశ్ నేపాల్ కారిడార్, శ్రీలంక కారిడార్ అంటూ నక్సల్స్‌కు సంబంధించిన వార్తలు తెలుగు మీడియాలో సైతం తెగ కనిపించేవి. ఆంధ్రప్రదేశ్ %-% నేపాల్ మావోయిస్టుల మధ్య బంధం ఎంత బలంగా ఉండేదో కానీ తెలుగు మీడియాలో మాత్రం వీరి బంధంపై కథలుకథలుగా వార్తలు కనిపించేవి. నక్సల్స్ చేతికి అధికారం వస్తే ఎలా పాలిస్తారో నేపాల్ పాలకులు బాగా అర్థం అయ్యేట్టు చూపించారు.ప్రజాస్వామ్యంలో ఎన్ని లోపాలు ఉన్నా ప్రజలకు తమ ఓటు ద్వారా పాలకులను శిక్షించే అవకాశం ఉంటుంది. మార్చే అవకాశం ఉంటుంది. ప్రజల అభిమానం పొంది అధికారంలోకి రావడం వేరు, ఆయుధం చేపట్టి భయపెట్టి అధికారం చెలాయించడం వేరు. నేపాల్‌లో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోవడం, అదే సమయంలో పాలకుల పిల్లల విచ్చలవిడి జీవన విధానం నేపాల్ నవతరాన్ని విప్లవానికి ప్రేరేపించింది. మన దేశంలో అవినీతి లేదా? నాయకులు, వారి పిల్లలు విలాసవంతమైన జీవితం గడపటం నిజం కాదా? అంటే నేపాల్‌ను మించిన అవినీతి ఉండవచ్చు, నాయకులు, అధికారులు, వారి సంతానం అంతకుమించి అక్రమ సంపాదనతో విలాసవంతమైన జీవితం గడుపుతూ ఉండవచ్చు. అయినా ఇక్కడ విప్లవం రాదు. దేశంలోని మెజారిటీ ప్రజలు సంస్కరణలను స్వాగతిస్తారు.ఈ దేశం జీన్స్‌లోనే మార్పునకు, సంస్కరణలకు స్వాగతం పలికే తత్త్వం ఉంది.మార్పునకు స్వాగతం పలికే తత్వం, సంస్కరణలను స్వీకరించే తత్వం ఉన్న చోట విప్లవానికి అవకాశం లేదు. అత్యవసర పరిస్థితిని దేశమంతా వ్యతిరేకించి, శక్తివంతమైన నాయకురాలు ఇందిరాగాంధీని సైతం ఓడించారు. రెండేండ్లు గడిచిన తర్వాత అదే ఇందిరాగాంధీని అందల మెక్కించారు. నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక తరహాలో పాలకులను హత్య చేయడం, ఉరి తీయడం, పార్లమెంట్ భవనాన్ని తగులబెట్టడం ఇక్కడ ఊహించలేం. లోపాలుంటే ఉండవచ్చు, నిరక్షరాస్యత ఉండవచ్చు. కానీ మన దేశంలో ప్రజాస్వామ్యం ఎంతో కొంత పరిణతి చెందింది. పార్లమెంటు, సుప్రీంకోర్టు అంటే మనకు దేవాలయాలంత పవిత్రమైనవి.మరోవైపు ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలోని యువతలో ఎక్కువగా కెరీర్ పట్ల ఆసక్తితో పెరిగింది. తెలంగాణలో ఒకప్పుడు తీవ్రవాద ప్రభావం ఎక్కువగా ఉండేది. ఆర్థిక సంస్కరణల తరువాత పూర్తిగా మారింది. గతంలో తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లినా తీవ్రవాదుల ప్రభావం కనిపించేది. ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో మంచి ఉద్యోగాల్లో ఉన్న యువత గురించి వింటున్నాం.అంతేకాకుండా మన దేశంలోని ఒక రాష్ట్రం అంత ఉండే నేపాల్‌లో విప్లవం పేరుతో అరాచకం సాధ్యమైంది. కానీ, సువిశాల భారతదేశంలో సాధ్యం కాదు. మణిపూర్, పంజాబ్, కాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో కొన్ని అరాచక సంఘటనలు జరగకపోలేదు. ఇలాంటి సంఘటనలు ఆ ఒక్క రాష్ట్రమే కాదు మొత్తం దేశం తన శక్తిని ఉపయోగించి అణచివేస్తుంది. అందువల్ల నేపాల్ విప్లవ ప్రభావం మీడియా వార్తల్లో తప్ప ప్రజల్లో పెద్దగా ఉండదు. ఇప్పుడు యువత అడవుల గురించి కాదు కెరీర్ గురించి ఆలోచిస్తోంది.



## ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### సంగెం గ్రామంలోని రైస్ మిల్లు వ్యవహార ఘటనకు ఎమ్మెల్యేకు సంబంధం లేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 22 అక్షరకలం**

:వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఇటీవల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరిగిన అవకతవకలపైఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు.సోమవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,ఇటీవల సంగెం గ్రామంలోని జరిగిన దాన్యం కొనుగోళ్లలో అవకతవకల వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని. ధాన్యం కొనుగోలులో జరిగిన అవకతవకలపై,అధికారులు విచారణ జరిపి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని,ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పని కల్పించుకొని రైస్ మిల్లు యజమానిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అండదండలతో తప్పించుకున్నారని, ఆరోపించడం సరైనది కాదని అన్నారు.గ్రామంలో నాయకుడు ఒకరు చేస్తే ఎమ్మెల్యేపై ఆ తప్పును రుద్దడం సమంజసం కాదని, ఒకవేళ ఆ వ్యక్తి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటే పార్టీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్,కుంభం విద్యాసాగర్ రెడ్డి,గరిసే రవి, బత్తిని సహదేవ్,చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని లింగయ్య, ఉద్దగిరి భాస్కర్,రేగు శ్రీనివాస్, కొండూరు సాయి,మైసోళ్ళ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు భూనిర్వాసితుల వినతిపత్రం అందజేత



**వలిగొండ సెప్టెంబర్ 22 అక్షరకలం:**

మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం, ఎదుల్లగూడెం,సంగెం గ్రామాల మీదుగా గౌరెల్లి రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులు సోమవారం వలిగొండ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గౌరవెల్లి రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న తమ భూములకు ప్రభుత్వం అందించే విలువ ప్రకారం మూడు రెట్లు కాకుండా బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని, అప్పటివరకు భూములను ఇవ్వబోమని అన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల డిమాండ్ ను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి భూపాల్ రెడ్డి,కోనపురి శ్రీశైలం, నారి రమేష్,సత్తయ్య,పాశం సత్తిరెడ్డి,రావుల పద్మారెడ్డి, సంజీవరెడ్డి,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి వాసులకు శుభవార్త

### తిరుపతికి నేరుగా విమానసర్వీస్

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ**

రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు– సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ–ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు– చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే

**హైదరాబాద్,**

సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు–రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా –ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరిం చారు.

## సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

**భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది**

**డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి**

**ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా**

**నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా**

**నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం**

**నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన**

**అమరావతి**

నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు– తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ– ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయీకి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు– ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014–19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు– ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు– మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు– ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు– చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె–టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు–, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, కఎ÷ ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు– ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు– ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు–నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు– ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ–ఎంసీల నీళు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో –టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ– సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు– ఫైన్ వేసి, రూ.25 కోట్లు– కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు– జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

**వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్**

**హైదరాబాద్,**

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు– ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ–వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు– చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్

భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు. శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్గానిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని



చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్




బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

# సూర్యకుమార్ బ్యాటింగ్ కు ఎందుకు రాలేదు?

భారత్ – ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్‌లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్




ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు. భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల




కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ – శుభ్‌మాన్ గిల్ నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది. మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60–1. 15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. అయితే, అక్షర్ పటేల్ (13 బంతుల్లో 26) తిలక్ వర్మ (18 బంతుల్లో 29) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. సంజు శాంసన్ మరో ఎండ్‌లో గోడలా నిలబెట్టాడు (అతను 44 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్యాచ్‌ను వదిలేశారు), హాఫ్ సెంచరీ చేశాడు. జట్టు 180ం స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. 18వ ఓవర్‌లో 56 పరుగులు చేసిన తర్వాత అతను నిష్క్రమించాడు.

# పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్

ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి..



బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్దిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46



బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్–4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.

# గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్

ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్–ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్–ఆఫ్–లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది. పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్ బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ– 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

## వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం

## చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్, (అక్షరకలం):

వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు– చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు– అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు– సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

## భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని

## భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు

## పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

హైదరాబాద్, (అక్షరకలం):

రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు– జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై–టె–క్ సిటీ–, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు– హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్–దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# దేవీ నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసినవారు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఖమ్మం పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 22:

దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు



పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

# జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం):

ప్రతిరోజు కొన్ని శాఖల ద్వారా జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 23న బుద్ధవనంలో ప్రత్యేకంగా బతుకమ్మ ఉత్సవాలను, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిసిహెచ్ఎస్, యువజన సర్వీసులు, కార్మిక శాఖ, మెప్మా శాఖలు ఎన్ జి కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని, 24న వ్యవసాయ, ఉద్యాన ,సెరికల్చర్, హ్యాండ్లూమ్స్, పశుసంవర్ధక శాఖలు , 25న మున్సిపల్, ట్రాన్స్కో, ఫిషరీస్ ,సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో నిర్వహించాలని, 26న డిఆర్డిఏ ,డిపిఓ ,సిపిఓ, ఆర్టీసీ, మెప్మా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు .ఈ నెల 27న అటవీ శాఖ, పోలీసు ,ఎక్సైజ్, ఫైర్ ఆర్టీవో, మెప్మా శాఖలు నిర్వహించాలని, 28న రెవెన్యూ, దేవాదాయ, సహకార, పౌరసరఫరాల , టీఎన్జీవో ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలన్నారు .29న జిల్లా విద్యాశాఖ ,అన్ని ఇంజనీరింగ్ శాఖలు, మెప్మా తో కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 30 న బార్ అసోసియేషన్ రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ కమిషనర్ ఎన్జీ కళాశాల మైదానంలో లైటింగ్, డయాస్,తాగునీరు , ఇతర ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నందికొండ మున్సిపల్ కమిషనర్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్, పెద్దఊర తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# మాకు అన్యాయం జరిగింది... న్యాయం చేయండి...

– ప్రజావాణి లో అధికారులకు మొరపెట్టుకున్న అప్పాజీపల్లి గ్రామస్తులు...



కొల్చారం, సెప్టెంబర్ 22( అక్షర కలం):–

మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో అప్పాజీ పల్లి భాదితులు పిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మా యొక్క పట్టాభూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయము చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు. అప్పాజిపల్లి గ్రామస్థులం మా యొక్క స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం. 908, 901, 906,905, 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగ మేము ప్రభుత్వానికి ఇచ్చాము. భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే మధన్ రెడ్డి , జాయింట్ కలెక్టర్, అర్డీఓ నర్సాపూర్ మరియు స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకొనుచున్నాము. 02.09.2025 నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయడమేమనగా మాకు గతంలో నాయకులు మరియు అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు అదేశాలు జారీచేసి న్యాయం చేయగలరని కోరుతున్నాం గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు “25 గుంటల” పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. పిర్యాదు చేసిన అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ నాయని సునీత వెంకట్ గౌడ్,రైతులు కన్నీబోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు, యాదయ్య, పోచయ్య ,సురేష్ ,లచ్చయ్య, కన్నీబోయిన యాదయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ కేసు లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులకు రిమాండ్... ఎస్సై ముత్తయ్య

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 22 అక్షర కలం :



నాగార్జునసాగర్ భుజపురి నార్త్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 9/2022 చీటింగ్ కేసులో లో నేరస్తులు అయిన దేరంగుల రాజేష్ మరియు దేరంగుల లక్ష్మి లు కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతుండగా , అట్టి నిందితుల పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కాగా , సోమవారం నాడు విజయపురి టౌన్ ఎస్సై జి ముత్తయ్య మరియు స్టేషన్ సిబ్బంది ఆంధ్రప్రదేశ్లోని వినుకొండకు వెళ్లి పై ఇద్దరినీ పట్టుకోవడానికి ప్రయత్నించగా పై నిందితులు తప్పించుకోవడానికి ప్రయత్నించగా ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని గౌరవ %యిటఏఎ% నిడమనూరు కోర్టు ముందు హాజరు పరచగా , చీటింగ్ కేసు నేరస్తులకి 03.10.2025 వరకు రిమాండ్ విధించడం జరిగిందని , నిందితులను నల్లగొండ జిల్లా జైలుకు పంపడం జరిగిందని ఎస్సై ముత్తయ్య తెలిపారు.

# నందికొండ లో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ ...

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 22 (అక్షర కలం):



నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్లో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలలో నాగార్జున సాగర్ పట్టణ ఎస్సై ముత్తయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మను ప్రారంభించారు. తెలంగాణలో మహిళలు బతుకమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో పూలను పేర్చి బతుకమ్మను ఆడే సాంప్రదాయం ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో కొల్లి రామకృష్ణారెడ్డి , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్ , సభావత్ చంద్రమౌళి నాయక్ , మాయ కోటి శంకర్ , మాలె వల్లభరెడ్డి , మంజుల జనార్ధన్ , బిజెపి రాందాస్ , వర్తక సంఘం నాయకులు కిషోర్ , నజీర్ , సాంబ ,శివ సాయి , మున్నా మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటం , బతుకమ్మ ఆటపాటలతో పండగ వాతావరణం నెలకొంది.అనంతరం బతుకమ్మలను తెచ్చిన ప్రతి మహిళకు ఒక చీరను బహుమతిగా ఇవ్వడం జరిగింది.



# పోలీస్ ప్రజావాణి కార్యక్రమం

నల్లగొండ,సెప్టెంబర్ 22 (అక్షర కలం ):



పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు అంధకారం

– డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలి.

–... కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



సూర్యాపేట సెప్టెంబర్ 22 (అక్షర కలం ):



ప్రభుత్వ టీచర్, గంజాయి నిర్మూలన అవగాహన సామాజిక కార్యకర్త ప్రభాకర్ డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించడానికి నిర్వహింస్తున్న బైక్ ర్యాలీ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు జండా ఊపిరి ప్రారంభించారు. జాగ్రత్తగా వాహనం నడుపుతూ గంజాయి నిర్మూలన పై ప్రజల్లో చైతన్యం కల్పించాలని ప్రమాదాలకు దూరంగా ఉంటూ ప్రయాణించాలని ఆకాంక్షించారు. సెలవులను సద్వినియోగం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ముందుకు వచ్చిన టీచర్ ప్రభాకర్ ను ఎస్పీ గారు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గంజాయి డ్రగ్స్ అనేవి అత్యంత ప్రమాదకరంగా మారాయని యువత దీని బారిన పడి బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని దేశ యువశక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఇలాంటి గాంజాయి డ్రగ్స్ లాంటివి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని ఉజ్వలమైన దృఢమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. ప్రతి పౌరుడు గంజాయి నిర్మూలన కోసం సామాజిక బాధ్యతగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాల రవాణా వినియోగం సరఫరా మొదలగు వాటి గురించి పోలీసు వారికి డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత విద్యార్థులు ఈ డ్రగ్స్ నిర్మూలనలో అంబాసిడర్స్ గా పని చేయాలని ఎవరైనా వీటికి ప్రభావానికి లోనైన వారు ఉంటే వారి సమాచారాన్ని కూడా పోలీసులకు అందించాలని సూచించారు. యువకుల ప్రవర్తన నడవకడికపై తల్లిదండ్రులు పెద్దలు నిఘా ఉంచాలని వారు కొత్త అలవాట్లకు, కొత్త స్నేహితులకు అలవాటు అవుతున్నట్లే వారిలో మార్పుని గమనించి వారి ప్రవర్తనను మార్చడానికి కృషి చేయాలని అన్నారు. సామాజిక కార్యకర్త ప్రభుత్వ టీచర్ ప్రభాకర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన కోసం తన వంతు బాధ్యతగా పనిచేస్తున్నానని రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, %=×% నారాయణ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, %=ా×% లు ఎం.అశోక్, సాయిరాం, కె.అశోక్, సిబ్బంది ఉన్నారు.

# జయ స్కూల్ నందు బతుకమ్మ సంబరాలు

సూర్యాపేట సెప్టెంబర్ 22 (అక్షర కలం ):

సూర్యాపేట పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల జయ స్కూల్ నందు బతుకమ్మ పండుగ సంబరాలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి వాటి ముందు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు జయ స్కూల్ కి చెందిన పలువురు మహిళా టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము బతుకమ్మ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన సంస్కృతి సంప్రదాయాలకు జయ స్కూల్ పెద్దపేట వేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక








# ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ–కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ–ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ– గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు–లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ– రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం–టె–న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్–టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు– పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# 25 వరకు ఉంటామో పోతామో

### ఓజి హైప్‌పై సిద్దూ కామెంట్స్

పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు– సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే దీనిపై వరుస పోస్టలతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్ గురించి తన స్టైల్‌లో పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. ఓజీ' హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉంది. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత పరిస్థితి ఏంటో?. మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను..' అంటూ పవన్‌ను తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు.



# దీపిక తాజా కామెంట్స్


### కల్కి గుంచేనని ..నెట్టింట వైరల్

ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు– చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది.



# నాగార్జున శివ..మూవీ రీరిలీజ్

కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు– తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి' అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ –టె–ండింగ్‌లో ఉన్నాయి.




# ఇది సినిమా కాదు..ఓ యజ్ఞం

'మహాభారతం' సినిమా కోసం తాను 30 ఏళ్ల నుంచి కలలు కంటున్నట్లు– ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఇతిహాసానికి జీవం పోయడానికి తాను మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు– తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరో రెండు నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలుకానున్నాయి. దీనిని ఒక సినిమాగా కాకుండా యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. ఈ సినిమా కోసం 30 సంవత్సరాలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాను. ఇది నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. మీా అందరూ మెచ్చేలా రూపొందించాలనుకుంటు–న్నా. దీనికోసం మీారంతా సిద్ధంగా ఉండాలి' అని ఆమిర్ తెలిపారు. గతంలో కూడా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడారు. దీన్ని ఒకే భాగంలో చూపించలేమని.. అందుకే సిరీస్‌లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు– చెప్పారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రూపొందనున్నట్లు– తెలిపారు.



# నల్లగొండలో జైన శాసనం......

## అనేశ్వరమ్మ గుట్టపై వెలుగులోకి తెచ్చిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం

**నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షరకలం):**



అనేశ్వరమ్మగుట్టమీద జినబ్రహ్మాజోగి శాసనం కొత్త తెలంగాణ చరిత్రబృందం పరిశోధక సభ్యులు రాగి మురళి, చిక్కుల.యాదగిరిల అన్వేషణలో కొత్త జైనశాసనం వెలుగుచూసింది.నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని అమ్మగూడెం రెవెన్యూ పరిధిలో ఉన్న అన్నేశ్వరమ్మ గుట్టమీద చెక్కివున్న 'జినపాదాల'కు మూడువైపుల చుట్టు తెలుగన్నడం లిపిలో, కన్నడ భాషలో 'జినబ్రహ్మయోగి పాద చారుకీర్తి' అనే లఘు శాసనం చెక్కివుంది. గతంలో లభించిన ఇటువంటి శాసనాలలో కేవలం 'జినబ్రహ్మాజోగి' అని మాత్రమే వుంది. చరిత్రబృందం 'జినబ్రహ్మయోగి పాద చారుకీర్తి' అని ఉన్న శాసనాన్ని తొలిసారి గుర్తించింది.జైనమతం ప్రకారం ప్రస్తుత అవసర్పిణి యుగంలో ధర్మనాథుడు జైనతీర్థంకరులలో 15వవాడు. అన్ని కర్మలనుంచి విముక్తుడైన సిద్ధుడు ధర్మనాథుడు.



శిఖర్జీలో మోక్షం పొందాడు. హేమచంద్రుడు సంస్కృతంలో రాసిన జైనమత గ్రంథం 'త్రిషష్టి శలాక పురుష చరిత్ర'లో ధర్మనాథుడు పేర్కొనబడ్డాడు. జైనసన్యాసి జినసేనాచార్యుడు 'మహాపురాణం'లో ధర్మనాథ తీర్థంకరుని 'జినబ్రహ్మాజోగి' (జైనబ్రహ్మయోగి)గా పేర్కొన్నాడు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం పాతగూడూరు బయట ఒక రాతిగుండుమీద అరుదుగా అగుపించే జైనతీర్థంకరుడు ధర్మనాథుని శిల్పం చెక్కివుంది. తలపై త్రిస్తరఛత్రం వుంది. అతనికి కుడిపక్కన తీర్థంకరుని లాంఛనం వజ్రం చెక్కివుంది. రాతి గుండుమీద పాదాలు వున్నాయి. పాదాల ముందు 12వ శతాబ్దపు తెలుగన్నడలిపిలో జినబ్రహ్మ అని చెక్కిన లేబుల్(నామ) శాసనముంది. హన్మకొండ జిల్లా కాజీపేటలోని మడికొండ, మెట్టుగుట్ట మీద జైనమతబసది ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి. మెట్టుగుట్ట మీద 'జినబ్రహ్మాజోగి' లఘుశాసనం, ధర్మనాథుని ప్రతిమ, పాదాలు వెలుగు చూసాయి. అన్నీశ్వరమ్మగుట్ట శాసనం తెలంగాణాలో మూడవది.క్షేత్ర పరిశోధన: రాగి మురళి, చిక్కుల యాదగిరి పరిశోధక సభ్యులు, కొత్త తెలంగాణచరిత్రబృందం.ఆలయ సంరక్షకులు సల్ల సైదులు.చారిత్రక వివరణ: శ్రీరామోజు హరగోపాల్, కన్వీనర్, కొత్త తెలంగాణచరిత్రబృందం



# అంగన్వాడి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల: : అక్షర కలం, ప్రతినిధి**

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం వృద్ధి చెందుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లావణ్య అన్నారు. సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో జరిగిన మహిళా సమైక్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళ తమ ఆరోగ్య స్థితిగతులను గుర్తించి దానికి తగ్గ పోషక ఆహారాన్ని తీసుకోవాలని, అప్పుడే మహిళలు ఆరోగ్యంగా, బలంగా ఉంటారన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారాన్ని మిల్లెట్స్ రూపంలో తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయసుకు తగ్గ బరువు, ఆ బరువుకు తగ్గ ఎత్తు ఉంటేనే మహిళలు ఆరోగ్యంగా ఉన్నట్లు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వెంకటమ్మ, డివిఎం మోహన్ రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, సి పి రేణుక, జ్యోతి, రమాదేవి, మండల సమైక్య అధ్యక్షురాలు ఆవుల మాధవి, కార్యదర్శి సుధారాణి, కవిత, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష

## ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు

## పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట సెప్టెంబర్ 22 అక్షర కలం :**




మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిలో ఒక్కరికి ఒకరోజు జైలు శిక్ష, జరిమానా మరియు మరో ఐదుగురికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు పట్టుబడినట్లు తెలిపారు. వారిని ఈరోజు కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి (01) ఒక రోజు జైలు శిక్ష మరియు %=౦%.2000/- జరిమానా, మరో ఐదుగురికి కలిపి రూ.5,000/- జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు... పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు..

## కర్రీ నాగేంద్రబాబును ఓదార్చిన మంత్రి సీతక్క

మంగపేట, సెప్టెంబర్ 22 ( అక్షర కలం ) : తండ్రి మృతితో విషాదంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) సోమవారం పరామర్శించి ఓదార్చారు. మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు తండ్రి కర్రీ నర్సయ్య తీవ్ర జ్వరంతో బాధపడుతూ హన్మకొండ లోని శ్రీ వర్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క సోమవారం కర్రీ నర్సయ్య నివాసం వద్ద కర్రీ నర్సయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. కర్రీ నర్సయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి , పార్టీ జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి..... సీఎం రేవంత్ రెడ్డి

## జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్-22:**




ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సిఎస్ కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి జాతీయ రహదారుల అంశంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్. 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్-డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్. 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్. అధికారులు, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు.ఎన్.హెచ్. 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రోడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్. 163జి లో భాగంగా ఖమ్మం జిల్లాలో 12 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు. కొదుమూరు గ్రామంలో రైతులతో చర్చలు జరుపుతున్నామని, వారిని ఒప్పించి పెండింగ్ ఉన్న 2.6 కిలో మీటర్ల భూ సేకరణ సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు.42 హెక్టార్లు 5 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, వీటిలో 3 రెవెన్యూ గ్రామాల రైతులకు పరిహారం వచ్చిందని, ఈ భూములను సెప్టెంబర్ చివరి నాటికి బదలాయింపు చేస్తామని, మల్లెమడుగు, రేగులచలక రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ఎన్.హెచ్ నుంచి పరిహార చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని, సదరు గ్రామస్తులతో మాట్లాడి బ్యాంకు వివరాలు తీసుకుని అక్టోబర్ 15 నాటికి ఈ గ్రామాలలో భూ బదలాయింపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడి



**మంగపేట, సెప్టెంబర్ 22 ( అక్షర కలం ) :**

మంగపేట మండలంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) సోమవారం పర్యటించారు. కమలాపురం ఎర్ర వాగు ప్రాంతంలో వాగుకు ఇరు వైపులా ఇటీవల చేపట్టిన చెట్ల తొలగింపు పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అనంతరం రామాలయం నుండి బొౘ్రాయి వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. కమలాపురం ఎర్ర వాగు ముంపు వరద బాధితులకు దుస్తులు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మండల ప్రజల రెండు దశాబ్దాల చిరకాల వంచ అయిన గంపోనిగూడెం క్రాస్ రోడ్డు నుండి గౌరారం వాగు కొత్త బ్రిడ్జి వరకు డబుల్ లైన్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు . గత గోదావరి పుష్కరాల సమయంలో నిర్మించిన పుష్కర ఘాట్ గోదావరి వరదలో కొట్టుకుపోయినందున దాని స్థానంలో కొత్త పుష్కర ఘాట్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహించేందుకు సీయం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జల వనరుల శాఖ నుండి 50 కోట్లతో మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సీతక్క తెలిపారు. కోమటిపల్లి రోడ్డులోని ముక్కుడు పోశమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నూతనంగా షెడ్లు నిర్మించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. మంత్రి సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామస్థాయి నాయకులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి :

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కునూరు సంజయ్ దాస్ కోరారు. సోమవారం గుండ్రంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వహించడం సరైనది కాదన్నారు మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ప్రభుత్వ స్థలం కల్పించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని



డిమాండ్ చేశారు ఉద్యమ కాలంలో మరణించిన వారి కుటుంబాలకు పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుల హక్కులు ఆర్థిక భద్రత హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జోగు అశోక్, బొడిగ అంజయ్య గౌడ్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక.....



**కొల్చారం, సెప్టెంబర్ 22( అక్షర కలం ):-**



కొల్చారం మండలంలోని రంగంపేట నూతన ముదిరాజ్ సంఘం కమిటీని సోమవారం రంగంపేట సొసైటీ ఆవరణలో ముదిరాజ్ సంఘం నాయకులు నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగంపేట ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా గొండ కృష్ణ, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులుగా ఉసికె సుధాకర్, ఎంబరి శంకర్, దీక్షితుల ప్రసాద్, కార్యదర్శిగా బొగ్గుల సుదర్శన్, కోశాధికారి గా ఊరడి విజయ్, సలహాదారులు ఊరడి మల్లేశం, ఎంజాల శ్రీనివాస్, బొగ్గుల అమరేందర్, పసుల మల్లికార్జున్, ముల్లెల రుక్మిష్, బొగ్గుల మల్లేశం, ముల్లెల ఆంజనేయులు, గొండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బిసి లు రాజ్యాధికారం సాధించడానికి సంఘటితం కావాలి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

**సూర్యాపేట సెప్టెంబర్ 22 (అక్షర కలం):**

బహుజనులు మైనార్టీలు నిరుపేదలందరూ ఓట్లు వేసి అగ్రవర్ణాలకు చెందిన నాయకులను గెలిపించడం వలన అధికారంలో వాళ్లే ఉంటున్నారని ముఖ్యమంత్రిగా కూడా అగ్రవర్ణాలకు చెందిన వారే ఉండి బీసీలను అణగదొక్కుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన తర్వాత వట్టే జానా యాదవ్ తొలిసారిగా సూర్యాపేట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టిఆర్పి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఘన స్వాగతం పలికారు. ఎస్వి కాలేజీ నుండి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, శంకర విలాస్ సెంటర్, ఎంజీ రోడ్డు మీద కొత్త బస్టాండ్ వరకు భారీ ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అభిమానులు బాణాసంచ కాల్చుతూ పట్టణంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలను ఉద్దేశించి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ ఏ పార్టీ లో వున్నా అగ్రవర్ణాల నాయకులు అందరూ కలిసిమెలిసి పనిచేస్తారని నష్టపోయేది బీసీలేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు గోసపడినారని, తర్వాత వచ్చినటువంటి తెలంగాణలో కూడా ప్రజలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ప్రశ్నించిన వారిపై అనేక కేసులు పెట్టి జైల్లో పంపించడానికి రకరకాలుగా ప్రయత్నాలు జరిగాయని ఆయన తెలిపారు. జనాభా లో అధిక సంఖ్యలో ఉన్న బీసీలు ఎస్సీలు మైనార్టీలు ఓట్లు వేసి బీసీలను గెలిపిస్తే రాజ్యాధికారం బీసీలకు వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాబట్టి బీసీలందరూ ఐక్యమై రాబోయే ఎన్నికలలో బీసీలను ఎన్నుకోవాలని తద్వారా రాజ్యాధికారం సాధించటానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఆయన తెలిపారు. అగ్రవర్ణాల నాయకుల కబంధహస్తాల నుంచి బయటకు రావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన బీసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు.





**నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం ):**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు వారికి వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వారి సిబ్బందికి ఇదేవిధంగా ఆదేశించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 46, తక్కినవి వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. ఈ సోమవారం ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, భూములకు సంబంధించిన విషయాలు, తదితర అంశాలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

## ముదిగొండ మండలంలో నేడు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి విక్రమార్క

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 22:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్కమల్లు ఈరోజు మధ్యాహ్నం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటిస్తారు. మండలంలోని యడవల్లి, మాదాపురం ముదిగొండ మండల కేంద్రంలో అంతర్గత సిసి రోడ్లు, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం గుండా బయలుదేరుతారు. మధ్యాహ్నం 3:30 గంటలకు మదిర నియోజకవర్గం ముదిగొండ మండలం యడవెల్లి గ్రామానికి చేరుకుంటారు. జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉప ముఖ్యమంత్రి భట్టి కి ఘనంగా స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం 3:35 గంటల నుంచి 4 గంటల వరకు యడవెల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత అదే గ్రామంలోని ఎస్సీ కాలనీలో 68 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4:15 గంటలకు మాదాపురం గ్రామానికి చేరుకుంటారు. 31 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం 12 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ముదిగొండ మండల కేంద్రానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి 6:30 గంటల వరకు ముదిగొండ మండల కేంద్రంలో పర్యటిస్తారు. ఈ క్రమంలోనే ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తారు.

## ప్రత్యేక పూజలు.....

**నల్లగొండ సెప్టెంబర్ 22 అక్షర కలం :**



రామగిరి లోని ముత్యాలమ్మ దేవాలయంలో ప్రధాన అర్చకుడు ఎలిజాల అంజయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చంద్రకళ, మానస, మునాసు వెంకన్న, ఎం ప్రసన్న, సుమతమ్మ, పవన్, అంజన్, నాసు సత్యనారాయణ, వినయ్, మణికుమార్, మానస, కృష్ణయ్య, రాము, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కారుణ్య నియామకాల కోసం జూనియర్ అసిస్టెంట్, ఓఎస్ పోస్టుల ఖాళీల జాబితా అందించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్- 22:**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123 లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని పలు రహదారులపై చర్చించేందుకు ఢిల్లీ నుండి వచ్చిన మోర్త్ ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో సెక్రటేరియట్ లో సమావేశమైన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





**హైదరాబాద్ సెప్టెంబర్ 22 (అక్షర కలం )**

సీఎంతో సమావేశానికి ముందు మోర్త్ డైరెక్టర్ జనరల్(డీజీ ) వినయ్ కుమార్ రజావత్, ఎన్ హెచ్ ఏ ఐ మెంబర్ అనిల్ చౌదరి తో రాష్ట్రంలో పురోగతిలో ఉన్న పలు ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్ట్స్,పెండింగ్ రహదారులు,పలు ఫ్లై ఓవర్ల నిర్మాణం పై చర్చించిన మంత్రిహైదరాబాద్- విజయవాడ హైవే పై 17 బ్లాక్ స్పాట్స్,ఫ్లై ఓవర్లు నిర్మాణం,రాష్ట్రంలోని పలు నూతన కారిడార్లు,రీజినల్ రింగ్ రోడ్డు,ఫారెస్ట్ క్లియరెన్స్ పలు అంశాలపై కూలంకషంగా చర్చ. సమావేశంలో పాల్గొన్న రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, ఎన్ హెచ్ ఎ ఐ, మోర్త్ అధికారులు కృష్ణ ప్రసాద్,శివశంకర్,ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి పలువురు అధికారులు. పాల్గొన్నారు.

# తెలంగాణ గర్వకారణమైన సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో విశేషమైన లాభాలను నమోదు చేసింది

### ఈ విజయాన్ని కార్మికుల కృషి, శ్రమ ప్రతిఫలంగా గుర్తిస్తూ, లాభాల్లో కార్మికుల వాటాను ప్రకటించే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




**హైదరాబాద్ సెప్టెంబర్ 22 (అక్షర కలం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ సందర్భంలో మాట్లాడుతూ %-% సింగరేణి కేవలం బొగ్గు కంపెనీ మాత్రమే కాకుండా, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి లాంటిదని, కార్మికుల అశ్రాంత కృషితోనే ఈ విజయాలు సాధ్యం అవుతున్నాయని అన్నారు. సింగరేణి ప్రతి కార్మికుడు ఒక కుటుంబపు భవిష్యత్తుని మోస్తున్నాడని, కార్మికుల శ్రమకు సరైన గౌరవం ఇవ్వడం ఈ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అభిప్రాయపడ్డారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, దుద్దిల శ్రీధర్ బాబు గారు, గడ్డం వివేక్ గారు మరియు సింగరేణి ప్రాంతంలోని ఎంపీలు, ఎమ్మెల్యే లు సింగరేణి సీఎండీ మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సింగరేణి ఆర్థిక ప్రగతిని, కార్మిక సంక్షేమం పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని మరొక్కసారి ప్రదర్శించింది. సింగరేణి సాధించిన ఈ విజయాలు రాబోయే రోజుల్లో మరింత స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అందరూ విశ్వాసం వ్యక్తం చేశారు.

## వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు....

### .జిల్లా బిసి సంక్షేమ అధికారిణి- జి. జ్యోతి..





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్-22:**

ఖమ్మం: బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# 2 క్వింటాళ్ల 45 కిలోల రేషన్ బియ్యం పట్టివేత: ఉట్కూర్ ఎస్సై రమేష్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 22, (అక్షర కలం)

ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్తాపూర్ గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుంటే ఉట్కూర్ పోలీసులు పిడీఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా. ఎరుకలి వెంకటేష్ బియ్యం ఓనరు మరియు రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఎరుకలి హరీష్ అనే వ్యక్తి 2.45 కిలోల రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంచినందున అట్టి రేషన్ బియ్యం పట్టుకొని డిటి పంచనామా అనంతరం ఎరుకల వెంకటేష్, ఎరుకలి హరీష్ ల పై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# పేదలకు చేయూతనిచ్చేందుకు కృషి: రాజ్ కుమార్ రెడ్డి

– అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.10వేల చెక్కు అందజేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (అక్షర కలం)

ఆపదలో ఉన్న పేదలకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట పట్టణానికి చెందిన సానియాబేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల చెక్కును సోమవారం నారాయణపేటలో అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని ఎంతో మందికి ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. దీంతోపాటు విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డికి సమస్య వివరించిన వెంటనే రూ.10వేలను అందజేయడం సంతోషంగా ఉందని బాధితురాలు తెలిపారు. భవిష్యత్తులో పేదలకు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలందించాలని కోరారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట విద్యార్థి నాయకులు ఫయాజ్ ఖురేషి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, శ్రీనివాస్ రెడ్డి, ఎం.సంతోష్, రాజప్ప గౌడ్, రాజు ఉన్నారు.

# సోమవారం గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం ):



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

అక్షర కలం భద్రాచలం ఆర్ సి




భద్రాచలంలో కమ్మ సత్రం నందు ఏర్పాటు చేసిన ఆదర్శ రైతు శ్రీ పోటు రంగారావు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయం చేసుకుంటూ ఐటీసీ కంపెనీలో కాంట్రాక్టర్ గా పనిచేసే యూనియన్ తరపున ఎన్నికల్లో ఐటీసీ కాంట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై సేవలందించిన రోజులను గుర్తుచేస్తూ ప్రముఖ కాం ట్రాక్టర్ పోటు రంగారావు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి.. వంటావార్పుతో నిరసన

నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం ):





నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు సోమవారం డబుల్ బెడ్ రూమ్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది నెలలుగా లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని అనేక రూపాలలో ఆందోళన చేసిన అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు మౌలిక వసతులు కల్పన పేరుతో నిధులు కేటాయించి చేస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు మరి కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ రానున్నందున తక్షణమే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారికంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించినప్పుడే లబ్ధిదారులంతా వారితో కలిసి గృహప్రవేశాలు చేస్తారని ముందుగా ఇండ్లు కేటాయించి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు వెంటనే అధికారులు స్పందించాలని లేనియెడల ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చేంతవరకు నిరవధికంగా వంటావార్పు చేసుకుని అక్కడే ధర్నాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని నివారించడం కోసం వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి నల్గొండ తహసిల్దార్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ పోలీస్ బలగాలు ప్రయత్నం చేసిన నిరసన కొనసాగించడం జరిగింది ఈ నిరసన నిరవధికంగా కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కో కన్వీనర్ గంజి నాగరాజు కమిటీ సభ్యులు సిరాజుద్దీన్ విశాలాక్షి ప్రశాంతి, గిరిజ, గంజి రాజేష్ విజయలక్ష్మి, అనురాధ, జహంగీర్ రవి సుల్తాన్ ఇలియాస్ వెంకటమ్మ రజిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆవరణలో ఈరోజు జరిగిన శాసనమండలి సచివాలయ ఉద్యోగుల బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి ,

హైదరాబాద్ సెప్టెంబర్ 22 (అక్షర కలం ):




రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్





రెడ్డి గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర అడబిడ్డలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు .తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక ఈ పండుగ ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని కోరుతున్నాను నేడు అసెంబ్లీ, శాసన మండలి మహిళ ఉద్యోగులు బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది.

# మూడు శాతం నిధులు గిరిజన దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు చేయాలి ..అన్నం సత్తిబాబు

అక్షరకలం /భద్రాచలం ఆర్ సి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంజూరు చేసిన ఇసుక ర్యాంపులలో మూడు శాతం నిధులు ఏజెన్సీలో నిరుపేద గిరిజన దివ్యాంగుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని దివ్యాంగులకు ఐదు శాతంరిజర్వేషన్ ప్రకారం ప్రత్యేకంగా ఇసుక ర్యాంపు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం నడుస్తున్న ఇసుక ర్యాంపులలో నిరుపేద గిరిజన దివ్యాంగులను సభ్యులుగా చేర్చి వాటిలో వస్తున్న ఆదాయం దివ్యాంగుల కుటుంబాలకి ఖర్చు పెట్టాలని ఈరోజు భద్రాచలం ఐటిడిఏ లో ఈరోజు జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ కి భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నంసత్తిబాబు ఆధ్వర్యంలో



జిల్లాలోదివ్యాంగులపలుసమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది దివ్యాంగులు ఇచ్చిన మెమొరండం పరిశీలించిన ప్రాజెక్ట్ అధికారి గారు పై స్థాయి ఉన్నతాధికారులతో చర్చించి దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లపై న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు దివ్యాంగుల సంక్షేమానికి అధికారులు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం, బుద్ధ శీను, రాజేష్,కృష్ణ చైతన్య, లక్ష్మయ్య,ఆనంద్, కృష్ణకుమారి, దుర్గ, వీరన్న ,శివప్రసాద్, ఎన్ శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భద్రాచలంలో బతుకమ్మ పండుగ ప్రారంభం



అక్షర కలం/ భద్రాచలం ఆర్ సి

తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలు భద్రాచలంలో సుభాష్ నగర్ కాలనీ లో మహిళలు ఆనందోత్సాహాలతో తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు రంగురంగుల పూలతో అలంకరించి, సంప్రదాయ పాటలతో ఆడిపాడుతూపండుగవాతావరణాన్ని మరింతఆహ్లాదకరంగామార్చారు. బతుకమ్మపండుగతెలంగాణఆడబిడ్డల ఆత్మ గౌరవం తొలి రోజు ఎంగిలి బతుకమ్మ తో ప్రారంభిస్తూమహిళలు సాంప్రదాయదుస్తులుధరించిబతుకమ్మ చుట్టూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో రేగుమడి లక్ష్మి, హరిణి, ప్రియాంక, సీమకుర్తి. వెంకట నర్సమ్మ,సీతా మహాలక్ష్మి, స్వరూప రాణి,దుర్గ,ఐశ్వర్య, తాళ్లూరి నరసమ్మ,రమ్యక్రిష్ణ ,కవిత ,మరియఅనసూర్య, బిందు,కోటేశ్వరి,కాల నీవాసులుతదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మక్తల్ బస్టాండులో భారీ చోరీ, పదితులాల బంగారు, 50 వేలనగదు

నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,( అక్షర కలం)



మక్తల్ బస్టాండ్లో సోమవారం మధ్యాహ్నం భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు బాధితుల నుండి 10 తులాల బంగారు 50వేల నగదు ఉన్న పర్సును చోరీ చేసినట్టుగా బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు, బాధితురాలు మైమూనా బేగం చెప్పిన వివరాల ప్రకారం తమ ఇంట్లో జరిగే పెళ్లికి కొత్తగా నగలు చేయించాలని ఇంట్లో ఉన్న పాత బంగారాన్ని 50 వేల నగదును పర్స్ లో ఉంచుకొని మధ్యాహ్నం నారాయణపేటకు వెళ్లడానికి బస్సుఎక్కి సీట్లో కూర్చు న్నాక బ్యాగు చూసుకుంటే బంగారం. నగదున్న పర్సు కనపడలేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలో ఆజాద్ నగర్ లో నివాసముంటున్న మైమునాబేగం.త్వరలో ఇంట్లో జరిగే పెళ్లికి కొత్త నగలు చేయించాలని అందుకు తమ దగ్గర ఉన్న 10 తులాల బంగారం. 50 వేల నగదును పర్సులో ఉంచుకొని.కుటుంబీకులైన జాతీయబేగం. ఫౌజియాబెగం తో కలిసి మక్తల్ బస్టాండులో నారాయణ పేట వెళ్లే రద్దీగా ఉన్న బస్సును ఎక్కి సీట్లో కూర్చున్న తర్వాత బ్యాగు కనబడలేదని వారు చెప్తున్నారు. జరిగిన సంఘటనపై మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టుగా బాధితురాలు మైమూన బేగం తెలిపారు.

# జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం):

సోమవారం ఆయన సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దసరా పండుగకు ముందే అన్ని జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి కావాలని చెప్పారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని ఉన్నారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని అన్నారు.జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ ఈ ఈ మురళి, తదితరులు హాజరయ్యారు.



అక్షరకలం

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**అక్షర కలం, ఆమనగలు :**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన కోరే లింగప్ప అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాబా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 32 వేల చెక్కు మంజూరైంది. సోమవారం బాధిత కుటుంబానికి చెక్కును బాబా అందజేశారు.

# రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పట్టించుకోని సంబంధిత అధికారులు.

**- ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి....**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (అక్షర కలం)**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామానికి వెళ్లే రహదారిలో రైల్వే బ్రిడ్జి కింద వర్షం నీళ్లు రోడ్లపై నిలువ ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇబ్రహీంపట్నం గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాపిరెడ్డి తెలిపారు. సోమవారం మరికల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షం వస్తే చాలు మరికల్ మండల కేంద్రం నుండి ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారి వర్షం నీటితో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇట్టి విషయంపై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతా ఉన్నాయని తెలియజేశారు. గత సంవత్సరంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవ డం లేదన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇబ్రహీంపట్నం గ్రామం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# రైతుల కు యూరియా కష్టాలు తీరేదెప్పుడు???

**- గంటల తరబడి క్యూలో నిలబడుతున్న రైతన్నలు....**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో రైతుల యూరియా కష్టాలు నేటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు మరికల్ మండల కేంద్రంలో యూరియా కోసం వివిధ గ్రామాల రైతులు గంటల తరబడి నిలబడిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ, మరికల్ మండలాల్లో యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికల్ మండలంలో రెండు సంచుల బస్తాల యూరియా కోసం రైతులు ఉదయం ఐదు గంటలకే ఫర్టిలైజర్ దుకాణాల ముందు గంటల తరబడి నిలిచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీ కార్యక్రమం లో పోలీసుల సమక్షంలో పంపిణీ



చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. యూరియా కోసం రెండు రోజుల ముందే టోకన్ రాసుకోవాల్సిన దుస్థితికి రైతులు వాపోతున్నారు. టోకన్ లేనిదే యూరియా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి రైతన్నలకు సకాలంలో యూరియా అందే విధంగా మరికల్, ధన్వాడ మండల రైతులు కోరుతున్నారు. సకాలంలో యూరియా అందించకపోతే రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.



# శాస్త్రీయ భావాల వైపు ప్రజలను మరల్చాలి...

**- జెవివి కృషి అభినందనీయం**

**- జెవివి జిల్లా ప్లీనం లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు**

**- సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్.వి. ఫణీందర్**




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి: సెప్టెంబర్ 22 :**

శాస్త్రీయ భావాల వైపు ప్రజల్ని మరల్చాల్సిన అవసరం ఎంత గానో ఉందని, అందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిలా ప్లీనం ప్రారంభ సభ జిల్లా అధ్యక్షుడు వి.మోహన్ అధ్యక్షత న ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు ప్రారంభోపన్యాసం చేశారు. మూఢ నమ్మకాల వంటి దురాచారాల పట్ల ప్రజల్ని చైతన్య పరచాలన్నారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసుల దాకా వెళ్తున్నారని, వారికి చైతన్య న్యాయం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 31 ఏ ప్రకారం 1995 నుండి న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇవి మండలం నుండి సుప్రీంకోర్టు వరకు ఉంటాయన్నారు. పేదలకు, న్యాయ వాదులు కూడా ముందుకు రాని కేసులలో కూడా న్యాయ సహాయ కేంద్రాలు న్యాయ సహాయం చేస్తాయన్నారు. వీటిని అందరూ వినియోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్.ఆర్.వి ఫణీందర్ మాట్లాడుతూ మనిషి ఆశ, భయం అనే శక్తులు ఎప్పుడూ పిడిస్తుంటాయని , వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ వాడేటప్పుడు వ్యక్తిగత వివరాలను ఎప్పుడు పడితే అప్పుడు, ఎవరికి పడితే వారికి ఇవ్వ వద్దని సూచించారు. అందరూ మాస్కడ్ ఆధార్ కార్డులను వాడాలన్నారు. దీని వల్ల సైబర్ నేరాలు జరుగబోవన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కె.రాములమ్మ, వి.సునంద, వి.మోహన్ అధ్యక్ష వర్గంగా జరిగిన ప్లీనంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెలిమల రాజేశ్వర్, రాజా దిశానిర్దేశం చేశారు. కార్యదర్శి కె.రామారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం 7 సబ్ కమిటీల కన్వీనర్లు నివేదికను ప్రవేశపెట్టారు. తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, సార్వత్రిక విద్యా విధానం, పర్యావరణం, ఆరోగ్యం, లీగల్ అడ్వైజరి అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ప్లీనం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెం పాటి వీర భద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మి నారాయణ, కోశాధికారి ఎల్.వి. రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్. శ్రీనివాస్, ఆర్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకులకు సన్మానం....

**- రామ్ దేవ్ ఫ్యాషన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (అక్షర కలం)**

నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని రాయిచూర్ వెళ్లే రహదారిలో నూతనంగా రాందేవ్ ఫ్యాషన్ బట్టల దుకాణం సోమవారం నాడు ప్రారంభమయ్యింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులకు రాందేవ్ ఫ్యాషన్ యజమాని జగదీష్ ఆధ్వర్యంలో శాలువలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వీర బసంత్ కుమార్, మరికల్ మాజీ సర్పంచ్ కస్పే గోవర్ధన్, కాను గంటి నారాయణ,పి. నర్సింలు, గొల్ల కృష్ణయ్య, టైసన్ రఘు, తిరుపతి రెడ్డి, కుమ్మరి శ్రీనివాసులు, గొల్ల రాజేష్ కుమార్, వెంకటేష్ గౌడ్, హుస్సేన్, మంగలి వేణుగోపాల్, ఆంజనేయులు , పుల్లయ్య గౌడ్, రాజు గౌడ్, పోలమోని రమేష్ , వీరితో పాటు, గ్రామ యువకులు, పెద్దలు, స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎన్నికలు..



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22, (అక్షర కలం)**

మరికల్ మండల వాలీబాల్ అసోసియేషన్ నూతన మండల కమిటీని, సోమవారం మరికల్ యువక మండలి భవనంలో, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, జిల్లా వాలీబాల్ కమిటీ అబ్జర్వర్లు, సాయినాథ్, అనంతసేన, నవీన్, వెంకటేష్ తెలియజేశారు,మండల అధ్యక్షులుగా, జి, రాజేష్ యాదవ్,ప్రధాన పోషకులుగా: సుధాకర్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా: జైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా: రవి ప్రకాష్ యాదవ్,కార్య నిర్వాహణ కార్యదర్శులుగా: సురేష్, అశోక్,కోశాధికారిగా: లక్ష్మీకాంత్,ఉపాధ్యక్షులుగా: కూసురు రవి, యువరాజ్ గౌడ్, బోయ అంజి, అనిల్ కుమార్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిలుగా: ఫారుక్, వెంకటేష్, మహేందర్, హోసేన్, కార్యవర్గ సభ్యులుగా: ఎరుకలి శ్రీను, రఘు, హనీఫ్,సలహాదారులుగా: శ్రీనివాసులు టీచర్, హరిప్రసాద్, రామన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అంజి, రఘు టైసన్,నూతన మండల అధ్యక్షులు, రాజేష్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో వాలీబాల్ అంటేనే మరికల్ మండలానికి ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉండేది, మళ్లీ అదే పూర్వవైభవం తీసుకొస్తామని, గ్రామ స్థాయిలో యువకులకు వాలీబాల్ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషి చేస్తామన్నారు,

## ఎంబిబిఎస్ లో సీటు సాధించినా ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని... మహేష్ సురభి. - సన్మానించిన ఆచార్య బృందం....

నారాయణపేట జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 22, (అక్షర కలం)

ప్రభుత్వ జూనియర్ కళాశాల ధన్వాడలో (2021 - 23) విద్యా సంవత్సరంలో బైపీసీ తెలుగు మీడియం విద్యార్థి ఎన్. మహేష్ సురభి కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సిద్దిపేట లో ఎంబీబీఎస్ లోసీటు పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు మరియు సిబ్బంది విద్యార్థి మహేష్ ను సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రధాన ఆచార్యులు , ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు.



# దుర్గామాతా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి.

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**నల్లగొండ సెప్టెంబర్ 22 (అక్షర కలం):**

జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు.బతుకమ్మ సంబరాలలో మహిళలు,యువతులపై వేధింపులు, ఈవ్ టీజింగ్ లపై పోలీస్ శాఖ ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందినీ, ఎవరైనా ఆకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.జిల్లాలో దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను జిల్లాలో దాదాపు 200 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24ి7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే ప్రజలకు మహిళలకు, యువతులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్స్ ఏర్పాటు చేయాలని,మంటపాల దగ్గర విద్యుత్ వైర్లతో ప్రాబ్లం లేకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, మంటపాల దగ్గర ఏలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా ఫైర్ సేఫ్టీ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలు దగ్గర, కాలనీలో నిర్విరామంగా పోలీసు పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండపాల దగ్గర వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్తగా, అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని, %ఉజీ% లకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రి 10 గంటల వరకు స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు.సోషల్ మీడియాలో అనవసర విషయాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరాదని ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ గారు కోరారు.

## రాష్ట్రంలో చేపట్టిన జాతీయ రహదారులు పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కలెక్టర్ లను ఆదేశించారు.

**సూర్యాపేట సెప్టెంబర్ 22 (అక్షర కలం ):**

సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు,రోడ్లు %ు% భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి రాష్ట్రములో నిర్మిస్తున్న జాతీయ రహదారుల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ పనులు యుద్ధ ప్రతిపాదికన చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని, అలాగే అటవీ భూములతో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఆర్టిఓ అధికారి సతీష్ కుమార్,సూపరింటీండెంట పాల్గొన్నారు.



## అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాద్యతలు స్వీకరించిన రామానుజం



**అక్షర కలం / ఖమ్మం :**

ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి.రామానుజం సోమవారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు





**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుభిక్షంగా, సంక్షేమంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం నుంచి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల్లో ఆయన సతీమణి పుష్పతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో మీ జీవితంలో సంతోషం, ఆనందం, శ్రేయస్సు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందరికీ దేవి నవరాత్రుల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, ఆలయ డైరెక్టర్లు రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, గంజి బాలాజీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షరకలం, సెప్టెంబర్ 22 సూర్యాపేట:**

సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు తో కలిసి ప్రజావాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటిపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన ప్రజావాణి లో భూములకు సంబంధించి 23 ఫిర్యాదులు, డి పి ఓ కి 7,మున్సిపల్ కమిషనర్ లకి 5,ఎంప్లాయిమెంట్ అధికారికి 5,ఎంపీడీవోలకు 4 , ఇతర అధికారులకు 17 ఫిర్యాదులు ,మొత్తం 61 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీఓ వేణుమాధవ్,డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి ఓ పద్మ,సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టీడెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.





## రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితుల

# భూ అవగాహన సదస్సు

### మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి

**అక్షర కలం, సెప్టెంబర్ 22 ఆమనగల్లు :**

మార్చిన అలైన్మెంట్ ను వెనక్కి తీసుకొని మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. ఆమనగల్ పట్టణ కేంద్రంలో స్థానిక వెంకట నరసింహ గార్డెన్ లో



రీజినల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల భూ అవగాహన సదస్సును కానుగుల వెంకట య్య అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి సదస్సుకు మాడుగుల ,ఆమనగల్లు,తలకొండపల్లి మండలాల నుండి పెద్ద ఎత్తున భూ నిర్వాసిత రైతులు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... భూస్వాముల భూములను కాపాడడం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారుల లబ్దికోసం ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని అన్నారు. రింగ్ రోడ్డు అంటే రింగు







లాగా ఉండాలి కానీ వంకర వంకరలుగా ఎందుకు మారిందో ఎవరి ప్రయోజనాల కోసం మారిందో రేవంత్ రెడ్డి బహిరంగంగా చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వంశపారం పర్యంగా తరతరాలుగా వ్యవసాయం మీదనే ఆధార పడుతూ జీవనం కొనసాగిస్తున్న సన్న, చిన్నకారు పేద రైతుల భూములను ప్రభుత్వం లాక్కోవడం అన్యాయమని,రైతు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ గతంలో రైతు పోరాటాలు ఢిల్లీ పీఠాన్ని కదిలించే ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోవద్దని, రైతాంగం తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయినటువంటి చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ అంటేనే పోరాటాల అడ్డా అని జమీందారులకు రజాకార్లకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలు నిర్వహించిన చరిత్ర రైతులకు ఉన్నదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలబడే వ్యక్తి అయితే తక్షణమే పేద రైతుల భూములను కాపాడాలని అన్నారు. ధర్మమనేది మన వైపు ఉంది అధర్మం ఎంతో కాలం నిలబడదు... మీరు చేస్తున్న ఈ పోరాటానికి రైతు సంఘం ఎల్లవేళలా ముందు ఉండి పోరాటం చేస్తుందని అయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జి నాగయ్య గారు మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రక్షణగా ఉండకుండా పెట్టుబడిదారులకు మద్దతుగా నిలబడుతున్నాయని, ఐనా సరే రైతులు ధైర్యంగా నిలబడాలని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఐక్య కార్యచరణతో తిప్పి కొట్టాలని, మనభూమి మనకు దక్కేవరకు పోరాటాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి గారు మాట్లాడుతూ...మన ఐక్యమత్యమే మన భూములను కాపాడుతుందని రైతులందరూ ఐకమత్యంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రతి రాజకీయ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లబ్ది పొందడం కోసం కృషి చేస్తున్నారనీ, రైతుల పక్షాన నిలబడే పరిస్థితి లేదని, అందుకే రైతులను విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తున్నారని, ఈరోజుల్లోరాజకీయాలు అంటే వ్యాపారమే కేంద్రంగా చేస్తున్నారని, రైతుల పక్షాన పేదల పక్షాన నిలబడే పరిస్థితి లేదని ప్రజలను రైతులను బిక్షగాలను చేసే పరిస్థితి ఉందని అన్నారు. మన భూ పోరాటాన్ని వచ్చిందని చేయడం కోసం బూర్జువా నాయకులు మతం,కులం పేరుతో విభజించి ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర చేస్తారని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలనుఎండగడుతూ మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన ఎల్లవేళలా నిలబడతామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య , రైతు సంఘం నాయకులు ఎమ్ యాదయ్య గుమ్మడి కురుమయ్య,పిప్పళ్ల శివశంకర్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షులు దొడ్డి పరమేష్, భూ నిర్వాసితుల పోరాట కమిటీ నాయకులు గడిగ వెంకట స్వామి, పబ్బతి శ్రీను, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, లక్ష్మయ్య,జంగారెడ్డి, కొత్తపల్లి రాములు, శ్రీనివాస్ భూ నిర్వాసిత రైతులు నరసింహ, శంకర్,ఆరోగ్య రెడ్డి, అంజి,వెంకటేష్ మాధవరెడ్డి నరసింహ శంకరయ్య గౌడ్, యాదయ్య, చిట్టెమ్మ, రాములమ్మ ,నిర్మలమ్మ ,సువర్ణ ,ఎల్లమ్మ ,రామచంద్రయ్య ,తిరుపతయ్య, స్వామి, రమేష్, కళ్యాణ్ నాయక్,శంకర నాయక్, యాదగిరి యాదవ్,శ్రీకాంత్, శివ,కరుణలత, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పంటల సాగు దిశగా

# రైతులు దృష్టి సారించాలి...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### రఘునాథపాలెం మండలం లచ్చిరాం తాండ లో పర్యటించి వంతెన, రోడ్డు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**అక్షర కలం/ ఖమ్మం/రఘునాథపాలెం, సెప్టెంబర్- 22:**

లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలనిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా గ్రామంలో సోమవారం మంత్రి పర్యటించి, 2.15 కోట్ల రూపాయలతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని



వీటికి మిర్చి, పత్తి, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు. గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉంటున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ కు అవకాశాలు పరిశీలించాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఏఫార్ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, విద్యుత్ శాఖ డిఇ రామారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..






Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955